# ఇండియన్ పాలిటీ

## కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

**1.** రాజ్యాంగంలోని XIవ భాగంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలను కింది ఏవిధంగా విభజించారు?

ఎ) శాసన సంబంధాలు, పరిపాలనా సంబంధాలు, ఆర్థిక సంబంధాలు

బి) శాసన సంబంధాలు, పరిపాలనా సంబంధాలు

సి) శాసన సంబంధాలు, ఆర్థిక సంబంధాలు

డి) పరిపాలనా సంబంధాలు, ఆర్థిక సంబంధాలు

**2.** భారత రాజ్యాంగంలోని 73వ నిబంధన ఏ విషయాన్ని తెలియజేస్తుంది?

ఎ) రాజ్యాంగానికి లోబడి కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికార పరిధి విస్తరణ

బి) రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికార పరిధి విస్తరణ

సి) ప్రధానమంత్రి అధికార పరిధి విస్తరణ

డి) పార్లమెంటు అధికార పరిధి విస్తరణ

**3.** 'ఏ విషయంలోనైనా రాజ్యాన్ని నడిపేవారిపై తప్ప, రాజ్యాంగంపై అభాండం వేయరాదు' అని వ్యాఖ్యానించింది ఎవరు?

ఎ) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ బి) జవహర్‌లాల్ నెహ్రూ

సి) డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ డి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**4.** భారత రాజ్యాంగ ప్రారంభంలో (1950) కేంద్ర జాబితాలోని అంశాల సంఖ్య?

ఎ) 99 బి) 97 సి) 96 డి) 95

**5.** రాజ్యాంగంలో 1వ నిబంధన ప్రకారం భారతదేశాన్ని 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని వర్ణించారు. దీని అర్థం ఏమిటి?

ఎ) భారతదేశం రాష్ట్రాలతో కూడిన సమాఖ్య వ్యవస్థ.

బి) రాష్ట్రాల మధ్య ఒప్పందం ఫలితంగా భారతదేశం ఏర్పడింది.

సి) రాష్ట్రాలకు భారతదేశం నుంచి విడిపోయే హక్కు ఉంది.

డి) భారతదేశంలో రాష్ట్రాలు ఉంటాయి.

**6.** అంతర్‌రాష్ట్ర మండలి సమావేశాలకు ప్రధాని అధ్యక్షత వహిస్తారు. ఒకవేళ ప్రధాని హాజరు కాని సందర్భంలో ఎవరు అధ్యక్షత వహిస్తారు?

ఎ) ప్రధానమంత్రి సూచించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

బి) ప్రధాని సూచించిన కేంద్ర కేబినెట్ మంత్రి

సి) ప్రధాని సూచించిన లెఫ్టినెంట్ గవర్నర్

డి) కేంద్ర హోంశాఖ మంత్రి

**7.** కిందివాటిలో పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పడేది ఏది?

ఎ) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బి) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్

సి) జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డి) ఏదీకాదు

www.eenadupratibha.net

**8.** జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించి సరైంది ఏది?

1) ఒకటి కంటే ఎక్కువ రాష్ట్ర శాసనసభల కోరికపై పార్లమెంటు చట్టం ప్రకారం కేంద్రం దీన్ని ఏర్పాటు చేస్తుంది.

2) జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

3) జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన వార్షిక నివేదికను సంబంధిత రాష్ట్ర గవర్నర్లకు సమర్పిస్తుంది.

4) జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు తమ రాజీనామా పత్రాలను రాష్ట్రపతికి సమర్పించాల్సి ఉంటుంది.

ఎ) 1, 4 సరైనవి　　బి) 1, 2, 4 సరైనవి

సి) 1, 3, 4 సరైనవి　　డి) 1, 2, 3, 4 సరైనవి

**9.** 7వ షెడ్యూల్‌లో మార్పులు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలు ఏవి?

1) 3వ రాజ్యాంగ సవరణ చట్టం

2) 6వ రాజ్యాంగ సవరణ చట్టం

3) 15వ రాజ్యాంగ సవరణ చట్టం

4) 46వ రాజ్యాంగ సవరణ చట్టం

ఎ) 1, 2 సరైనవి　　బి) 2, 3, 4 సరైనవి　　సి) 1, 2, 3, 4 సరైనవి　　డి) 1, 3, 4 సరైనవి

**10.** కిందివాటిలో కేంద్ర – రాష్ట్ర సంబంధాలకు సంబంధించి పి.వి. రాజమన్నార్ కమిటీ సిఫారసుల్లో లేనిది ఏది?

ఎ) గవర్నర్‌ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తర్వాత మాత్రమే కేంద్ర ప్రభుత్వం నియమించాలి.

బి) రాష్ట్రంలో మంత్రులు గవర్నర్ సంతృప్తి మేరకు పదవిలో కొనసాగుతారనే నిబంధనను రద్దు చేయాలి.

సి) అఖిల భారత సర్వీసులను కొనసాగించాలి.

డి) రాజ్యసభలో అన్ని రాష్ట్రాలకూ సమాన ప్రాతినిధ్యం ఉండాలి.

**11.** కిందివాటిలో కేంద్ర జాబితాలోని క్రమసంఖ్య 97లో ఉన్న అంశం ఏది?

ఎ) నదీజలాల పంపకం　　బి) అవశేషాధికారాలు

సి) అంతర్‌రాష్ట్ర వాణిజ్యం　　డి) విదేశీ వ్యవహారాలు

**12.** దేశం వెలుపల ఉన్న భారతీయులకు సంబంధించి వారిపై, వారి ఆస్తులపై శాసనం చేసే అధికారం ఎవరికి ఉంది?

ఎ) రాష్ట్రపతి　　బి) భారత పార్లమెంటు

సి) ఐక్యరాజ్య సమితి　　డి) ఎవరికీ అధికారం లేదు

**13.** కిందివాటిలో ఉమ్మడి జాబితాలో లేనిది ఏది?

ఎ) విద్య　　బి) ప్రాచీన, చారిత్రక కట్టడాలు

సి) ధరల నియంత్రణ　　డి) ధార్మిక సంస్థలు

**14.** కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలకు సంబంధించి సిఫారసులు చేసేది ఏది? (రాజ్యాంగబద్ధంగా)

1) ఆర్థిక సంఘం　　2) నీతి ఆయోగ్　　3) రిజర్వ్ బ్యాంక్

ఎ) 1, 2 మాత్రమే　　బి) 1, 3 మాత్రమే　　సి) 1 మాత్రమే　　డి) 1, 2, 3

**15.** కిందివాటిలో రాష్ట్ర జాబితాలో లేని అంశం?

ఎ) చేపల పెంపకం　　బి) దివాళా తీయడం

సి) జూదం　　డి) దేశంలో తీర్థయాత్రలు

**16.** భారత మొదటి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్?

ఎ) వినోద్ రాయ్ బి) వి.ఎన్. కౌల్

సి) టి.ఎన్. చతుర్వేది డి) వి. నరహరిరావు

**17.** కాగ్ (CAG) తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

ఎ) రాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్

సి) పార్లమెంటు డి) రాజ్యసభ ఛైర్మన్

**18.** భారత పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు పోటీ చేసేవారు 'భారతదేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడతామని ప్రమాణం చేయాల్సి ఉంటుంది' – దీన్ని కింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?

ఎ) 15వ రాజ్యాంగ సవరణ చట్టం బి) 19వ రాజ్యాంగ సవరణ చట్టం

సి) 16వ రాజ్యాంగ సవరణ చట్టం డి) 17వ రాజ్యాంగ సవరణ చట్టం

**19.** భారత రాజ్యాంగం ప్రకారం కిందివాటిలో సరైంది ఏది?

1) కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజనను 7వ షెడ్యూల్‌లో వివరించారు.

2) కేంద్ర – రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను 12వ భాగంలో వివరించారు.

3) కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాసన, పరిపాలనా సంబంధాలను 11వ భాగంలో వివరించారు.

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి సి) 3 మాత్రమే సరైంది డి) 1, 2, 3 సరైనవి

**20.** కిందివాటిలో కేంద్ర జాబితాలో లేనిది ఏది?

ఎ) తూనికలు, కొలతలకు ప్రామాణికాలను నిర్ణయించడం

బి) ప్రామిసరీ నోట్లు

సి) క్యాపిటేషన్ పన్నులు

డి) రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే లాటరీలు

**21.** భారతదేశంలో ప్రత్యేక రాజ్యాంగం ఉన్న ఏకైక రాష్ట్రం?

ఎ) అసోం బి) నాగాలాండ్ సి) జమ్మూ – కశ్మీర్ డి) సిక్కిం

**22.** కింది రాష్ట్రాలను విధానసభ సభ్యుల సంఖ్యతో జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| i) గోవా | a) 403 మంది సభ్యులు |
| ii) మణిపూర్ | b) 117 మంది సభ్యులు |
| iii) పంజాబ్ | c) 40 మంది సభ్యులు |
| iv) ఉత్తర్ ప్రదేశ్ | d) 60 మంది సభ్యులు |

ఎ) i-c, ii-b, iii-d, iv-a బి) i-c, ii-b, iii-a, iv-d

సి) i-c, ii-d, iii-b, iv-a డి) i-c, ii-d, iii-a, iv-b

**23.** 'రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనం కోసం వాటి కోరిక ప్రకారం ఉమ్మడిగా చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉంది' అని ఏ రాజ్యాంగ నిబంధన తెలియజేస్తుంది?

ఎ) నిబంధన 352 బి) నిబంధన 252 సి) నిబంధన 251 డి) నిబంధన 248

www.eenadupratibha.net

**24.** రాష్ట్ర విధానసభ కాలపరిమితి ముగియక ముందే దాన్ని రద్దుచేసే అధికారం ఎవరికి ఉంది?

ఎ) ముఖ్యమంత్రి

బి) ముఖ్యమంత్రి సలహాపై గవర్నర్

సి) అత్యవసర పరిస్థితి విధించిన సందర్భంలో రాష్ట్రపతి

డి) బి, సి

**25.** అంతర్‌రాష్ట్ర నదీజలాల వివాదాల పరిష్కారానికి 'ట్రైబ్యునల్'ను ఏర్పాటుచేసే అధికారం ఎవరికి ఉంది?

ఎ) సుప్రీంకోర్టు బి) రాష్ట్రపతి

సి) పార్లమెంటు డి) ప్రధానమంత్రి

**26.** కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రాలవారీగా ప్రాతినిధ్యం ఉండాలని సూచించిన కమిటీ?

ఎ) రాజమన్నార్ కమిటీ బి) సర్కారియా కమిటీ

సి) పరిపాలనా సంస్కరణల కమిటీ డి) ఎం.ఎం. పూంఛీ కమిటీ

**27.** రాష్ట్ర గవర్నర్ల నియామకంలో అల్ప సంఖ్యాక వర్గాల వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఏ కమిటీ సూచించింది?

ఎ) ఎం.ఎం. పూంఛీ కమిటీ బి) రాజమన్నార్ కమిటీ

సి) ఆర్.ఎస్. సర్కారియా కమిషన్ డి) ఎన్.ఎన్ వోహ్రా కమిటీ

**28.** ఏదైనా రాష్ట్రంలో విధానసభ ఎన్నికల్లో ఏ పార్టీకీ మెజారిటీ రాని సందర్భంలో, ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ పాటించాల్సిన విధానాల ప్రాధాన్య క్రమాన్ని సూచించిన కమిటీ ఏది?

ఎ) ఎం.ఎం. పూంఛీ కమిటీ బి) రాజమన్నార్ కమిటీ

సి) సర్కారియా కమిషన్ డి) పరిపాలనా సంస్కరణల సంఘం

**29.** కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీ కోసం నియమించిన ఏ ఆర్థిక సంఘం రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది?

ఎ) 12వ ఆర్థిక సంఘం బి) 13వ ఆర్థిక సంఘం

సి) 14వ ఆర్థిక సంఘం డి) 15వ ఆర్థిక సంఘం

**30.** రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో అప్పులను 2019 – 20 ఆర్థిక సంవత్సరం నాటికి ఎంత శాతానికి పరిమితం చేయాలని 14వ ఆర్థిక సంఘం సూచించింది?

ఎ) 42% బి) 30.5% సి) 28.6% డి) 25.2%

**31.** రాజ్యాంగ నిబంధన 273 ప్రకారం జనుము, జనుము ఉత్పత్తులను ఎగుమతి చేసే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సహాయక గ్రాంటుగా కొంత మొత్తాన్ని భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తుంది. అయితే ఇది ఏయే రాష్ట్రాలకు చెల్లిస్తుంది?

ఎ) పశ్చిమ్ బంగ, బిహార్ బి) బిహార్, ఒడిశా

సి) పశ్చిమ్ బంగ, బిహార్, అసోం డి) పశ్చిమ్ బంగ, బిహార్, అసోం, ఒడిశా

**32.** కిందివాటిలో కేంద్ర ప్రభుత్వం విధించే పన్ను ఏది?

ఎ) వారసత్వ సంపదపై పన్ను బి) ఖనిజాలపై పన్ను

సి) వాణిజ్య పన్ను డి) టోల్ టాక్స్

**33.** ఉత్తర ప్రాంతీయ మండలి (లేదా) నార్త్ జోనల్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) లఖ్‌నవూ బి) అలహాబాద్ సి) వారణాసి డి) న్యూదిల్లీ

**34.** రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా కేంద్ర – రాష్ట్ర సంబంధాల్లో, కేంద్ర ప్రభుత్వ అధికారాల్లో కింది ఏ మార్పును గమనించవచ్చు?

ఎ) కేంద్ర ప్రభుత్వ అధికారాల పెరుగుదల

బి) కేంద్ర ప్రభుత్వ అధికారాల తగ్గుదల

సి) కేంద్ర ప్రభుత్వ అధికారాల్లో ఏ మార్పూ లేకపోవడం

డి) ఏదీ చెప్పలేం

**35.** రాజ్యాంగంలో అధిక భాగాన్ని సవరణ చేసే అధికారం ఎవరికి ఉంది?

ఎ) భారత పార్లమెంటు

బి) భారత పార్లమెంటు, మెజారిటీ రాష్ట్ర శాసనసభల ఆమోదం అవసరం

సి) రాష్ట్ర శాసనసభలు

డి) భారత రాష్ట్రపతి

**36.** జోనల్ కౌన్సిళ్ల విభజనకు పరిగణనలోకి తీసుకోని అంశం?

ఎ) భౌగోళిక సహజ విభజన

బి) భాషాపరమైన, సాంస్కృతిక వైవిధ్యం

సి) ఆర్థిక అవసరాలు

డి) ఓటర్లలో అవగాహన స్థాయి

**37.** 1966లో కేంద్ర ప్రభుత్వం నియమించిన మొదటి పరిపాలనా సంస్కరణల సంఘంలోని సభ్యుల సంఖ్య ఎంత?

ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

**38.** ఆర్థిక సంఘం సభ్యుల అర్హతలకు సంబంధించి సరైంది ఏది?

ఎ) రాజ్యాంగంలోని నిబంధన 281లో వివరించిన విధంగా ఉండాలి.

బి) పార్లమెంటు చట్టం ద్వారా నిర్ణయించిన విధంగా ఉండాలి.

సి) రాష్ట్రపతి నిర్ణయించిన అర్హతలను కలిగి ఉండాలి.

డి) మంత్రిమండలి నిర్ణయించిన విధంగా ఉండాలి.

**39.** భారత ఆర్థిక సంఘం సిఫారసులపై రాష్ట్రాలు మొదట ఏ న్యాయస్థానంలో కేసు వేయవచ్చు?

ఎ) సుప్రీంకోర్టు బి) హైకోర్టు

సి) ట్రైబ్యునల్ డి) ఏ న్యాయస్థానాన్నీ ఆశ్రయించే అధికారం లేదు

**జవాబులు**

**1–బి; 2–ఎ; 3–డి; 4–బి; 5–డి; 6–బి; 7–సి; 8–డి; 9–సి; 10–సి; 11–బి; 12–బి; 13–బి; 14–సి; 15–బి; 16–డి; 17–ఎ; 18–సి; 19–డి; 20–సి; 21–సి; 22–సి; 23–బి; 24–డి; 25–సి; 26–ఎ; 27–సి; 28–ఎ; 29–సి; 30–డి; 31–డి; 32–ఎ; 33–డి; 34–ఎ; 35–ఎ; 36–డి; 37–ఎ; 38–బి; 39–డి.**

**రచయిత: డాక్టర్ ఎం. భాస్కర రాజు**